# భయానికి విరుగుడు

## The Antidote for Fear

**పాఠ్యోద్దేశం:** డబ్బు కోసం ప్రజలు కలిగియున్న ఉద్రేక బంధం వెనుక భయం అనేది అపరాధిగా ఎలా ఉందో తెలియచేయటం.

*భూమి మీద మీ కొరకు ధనమును కూర్చుకొనవద్దు; ఇక్కడ చిమ్మెటయు, తుప్పును తినివేయును, దొంగలు కన్నమువేసి దొంగిలెదరు. పరలోకమందు మీ కొరకు ధనమును కూర్చుకొనుడి; అచ్చట చిమ్మెటయైనను, తుప్పైనను దాని తినివేయదు, దొంగలు కన్నమువేసి దొంగిలరు. నీ ధనమెక్కడ నుండునో అక్కడనే నీ హృదయము ఉండును.*

*దేహమునకు దీపము కన్నే గనుక నీ కన్ను తేటగా ఉండిన యెడల నీ దేహమంతయు వెలుగుమయమై యుండును. నీ కన్ను చెడినదైతే నీ దేహమంతయు చీకటిమయమై యుండును; నీలో నున్న వెలుగు చీకటియై యుండిన యెడల ఆ చీకటి యెంతో గొప్పది.*

*ఎవడును ఇద్దరు యాజయానులకు దాసుడుగా నుండనేరడు; అతడు ఒకని ద్వేషించి యొకని ప్రేమించును, లేదా యొకని పక్షముగా నుండి యొకని తృణీకరించును. మీరు దేవునికిని సిరికిని దాసులుగా నుండనేరరు.* మత్తయి 6:19-24.

## ఉపోద్ఘాతం

మన వాక్య భాగంలో "మంచి కన్నుల" యొక్క యేసు పోలికపై ఉన్న వాఖ్యానం కోసం 4వ భాగంలోని ఉపోద్ఘాతాన్ని తిరిగి మరలా పరిశీలించండి. ఉపోద్ఘాతంలో పట్టికపై ఉన్న పదజాలములు ఒక క్రైస్తవుని "ప్రపంచ దృక్పథము"ను రూపొందిస్తాయి. లోకంలో ఉన్న పరిపక్వత చెందుతున్న ప్రతి వ్యక్తి ప్రపంచ దృక్పథాన్ని కలిగియుంటాడు, వాస్తవ సంగతులు వారికి తెలియకపోయినప్పటికిని వారికి కూడా ఒక ప్రపంచ దృక్పథం ఉంటుంది. జీవితం యొక్క అర్థాన్ని గూర్చి వారు ఒక రకమైన దృక్పథాన్ని రూపొందించుకొని ఉంటారు; సత్యమును గూర్చిన ఒక దృక్పథాన్ని వారు కలిగి యుంటారు. మన మానవ కన్నులతో గ్రహించశక్తి లేని ఒక ఆత్మీయ ప్రపంచాన్ని గూర్చి వారు ఆశ్చర్యపడతారు. ప్రతి వ్యక్తికి, చిన్న వయస్సులోనే మరణాన్ని గూర్చి మరియు తర్వాత ఏం జరుగుతుంది అనే దానికి సంబంధించిన కొంత ఆలోచన ఉంటుంది. ప్రపంచ దృక్పథం అనేది వాస్తవికత యొక్క ప్రాథమిక నిర్మాణాన్ని గూర్చి మనం పట్టుకొన్న (ఎరిగిన లేదా ఎరుగని, స్థిరమైన లేదా అస్థిరమైన) పూర్వ భావనల (ఊహలు సత్యమైనవి, అసంపూర్ణముగా సత్యమైనవి లేదా పూర్తిగా అసత్యమైనవి కావచ్చు) జాబితాలో వ్యక్తపరచబడగలుగు నిబద్ధతవలె, మౌలికమైన పునశ్చరణవలె నిర్వచింపబడవచ్చు. మన దైనందిన జీవిత సందర్భాలను మనం వీక్షించే విభిన్న సంపూర్ణ దృక్పథాల కోసం ప్రపంచ దృక్పథం ఆధారాన్ని అనుగ్రహిస్తుంది.

ఒక క్రైస్తవుని ప్రపంచ దృక్పథం విలక్షణమైనది. ఇది యేసుక్రీస్తు చేత సాధారణంగా కొండ మీద ప్రసంగంలోను మరియు ప్రత్యేకించి మన వాక్య భాగంలోను మనకు యివ్వబడింది. క్రైస్తవులమైన మనం మన "స్వభావం" యొక్క అభివృద్ధిలో దేవుని ఉద్దేశాన్ని సేవించుటకు అనుదినము జీవించుచున్నాము. అదే సమయంలో ఇతరుల కొరకైన దేవుని ఉద్దేశాన్ని సేవించటానికి కూడా అనుదినం జీవించుచున్నాం. దేవుని నిత్యరాజ్యంలో ఆయన పిల్లలుగా ఉండునట్లు మనల్ని సృష్టించడానికున్న దేవుని ఉద్దేశాన్ని మనం సేవిస్తున్నాం గనుక మనకి మనం సేవ చేసుకుంటున్నాం. అదే సమయంలో ప్రజలందరూ రక్షింపబడాలన్న దేవుని వాంఛకు మనం సేవ చేస్తాం (1 తిమోతి 2:3,4). దేవుని కుమారుల వైఖరులను ప్రజలందరూ వృద్ధి చేసుకొన్నట్ల యితే వారందరూ వారి విభిన్న భయముల నుండి తప్పక రక్షింపబడతారు. "విశ్వాసము యొక్క మంచి నేత్రాల"కు వ్యతిరేకమైన నల్లమచ్చలలో ఒక మచ్చ మరణ భయము.

*కాబట్టి ఆ పిల్లలు "రక్తమాంసములు గలవారైనందున ఆ ప్రకారమే మరణము యొక్క బలము గలవానిని, అనగా 'అపవాదిని మరణము ద్వారా నశింపచేయుటకును,* ***జీవితకాలమంతయు మరణ భయము చేత దాస్యమునకు లోబడినవారిని*** *విడిపించు టకును, ఆయన కూడ రక్తమాంసములలో పాలివాడాయెను.* హెబ్రీ. 2:14,15.

లోకంలో ఉన్న దుఃఖము మరియు నిర్దయ వెనుక అపరాధిగా ఉన్నది భయమే. ఇది మానవత్వం యొక్క పెద్ద పాపాలలో ఒక పాపము. ఒక ఆరోగ్యకరమైన వ్యక్తిత్వానికి కోపము కంటే భయమే మరింత విధ్వంసాన్ని సృష్టించేదిగా ఉండవచ్చు, ఎందుకంటే భయము మన కోపాన్ని రేపే దానిని ఉనికిలో ఉంచుతుంది. 3వ భాగం, రెండవ పాఠాన్ని చూడండి. భయాన్ని గూర్చి జాగ్రత్తగా మనం చేసే అభ్యాసంలో బ్రతకడం కొరకైన మన స్వాభావిక అవసరతకు భయమనేది చేర్చబడియుందని ఏదో ఒక రీతిగా మనం కనుగొంటాము. **భౌతిక మరణము నుండి ఒక పునరుత్థాన కార్యక్రమము** లేనప్పుడు, ఉనికిని గూర్చిన మన భయముల వెనుక అపరాధిగా ఉండేది భయమే. ఎరిగిన మరియు ఎరుగని అనేక భయాల నుండి ఒక వ్యక్తి యొక్క ప్రపంచ దృక్పథం ఖచ్చితంగా విడిపించబడాలి. కొన్ని భయాందోళనలు మన మనస్సు యొక్క "ఎరుగని" స్థాయిలో మన జ్ఞాపకమందు బంధింపబడతాయి.

ప్రజలు "భూమి మీద నిధులను" ఎందుకు దాచుకొంటున్నారో అర్థం చేసు కొనుటకు -భయము యొక్క స్వభావాన్ని గూర్చిన కొన్ని సంగతులను, ప్రత్యేకించి మన భయాలన్నిటి మూలము యొక్క వంచనను గూర్చిన కొన్ని సంగతులను మనం అర్థం చేసుకోవాల్సిన అసరం ఉంది. మనం చనిపోయినప్పుడు మన వెనుక వదిలేస్తామని తెలిసిన వాటిని నిధిగా కూర్చుకోవడానికి ఎందుకు ప్రయత్నిస్తాం? అక్కడే ఉంది, "మనం చనిపోయినప్పుడు" అనే మాట అనేక భయాలకు కారణం. కొంత మంది ప్రజలు ఇలాంటి భయాలనే కలిగియున్నారు. కొంత మంది కనీసం "మరణం" అనే పదాన్ని కూడా నోటితో పలుకనే పలుకరు.

భయాలలో కొన్ని రకాలున్నాయి:

1. అనుదినం నీచమైన త్రోవను త్రొక్కే పిరికి ప్రాణులు అసంఖ్యాకులుగాఉన్నారు. ఎందుకంటే జీవితంలో ఉన్నతమైన త్రోవపై అడుగువేసే ధైర్యం వారికి లేదు. ప్రతి విషయంలోను వారు భయపడేవారుగా కన్పిస్తారు.
2. మరికొంత మంది సంకట సమయాలలో వారికి కలిగిన భయాల చేత స్వాధీనపరచ బడినవారుగా మారతారు. యేసును పేతురు ఎరిగినప్పటికిని అతడు ఎరుగనని బొంకిన సమయంలో అతని మరణ భయము తన నాలుకను వశపరచుకుంది.

మనస్సాక్షి యొక్క వివిధ స్థాయిల్లో భయము వర్గీకరింపబడగలదు.

1. మనం భయపడే విషయాలు ఉన్నాయి. మరియు అవి మనకు తెలుసు.
2. ఫోబియా అనేది భయంలో మరొక స్థితి. ఫోబియా అనేది ఒక ప్రత్యేకమైన పదార్థం లేదా పదార్థాల వర్గం యొక్క తీవ్రంగా చెప్పబడే భయంగాను మరియు యుక్తిలేని భయంగాను నిర్వచింపబడింది. వ్యక్తి భయాన్ని ఎరిగియుంటాడు కాని అతనికి లేదా ఆమెకి కారణం ఏమిటో స్పష్టంగా తెలీదు.
3. కొంత మంది భయం చేత కారణమైన ప్రవర్తనలను ప్రదర్శిస్తారు కాని అతనికి గాని ఆమెకి గాని భయం ఉండదు. వారు భయపడకపోవచ్చు; అయిననూ, వారి ప్రవర్తన పిరికితనంతో ఉంటుంది. అతి సున్నితత్వం, అతిగా చిరిచిర లాడటం లేదా అతి గర్వం అనేవి భయం చేత పోషించబడి అభివృద్ధి చేయబడిన ప్రవర్తనలు కావచ్చు. ఈ స్థాయిలో ఒక వ్యక్తి భయపడడు కాని ఆ వ్యక్తి "పిరికిపంద" గా పరిగణింపబడగలడు. మనుష్యులు ఇలాంటి చురకకు భయపడతారు. కొంత మంది వారు పిరికివారనే భయానికి ధీటుగా జీవిస్తారు. అప్పుడు ఇది వారు ధైర్యవంతులని ఋజువు చేసుకొనుటకై ఎన్నో ప్రయత్నాలు చేయటానికి కారణమవుతుంది. అంటే హీ-మ్యాన్ (అతడు-మగాడు) అనే రకపు చర్యలు చేయుటకు ఇది పురికొల్పుతుంది.

భయం అనే స్వభావంలో ఉన్న చెడును అర్థం చేసుకునే నిమిత్తం మనం జాగ్రత్తపడాల్సిన మరొక మానసిక దృక్పథం ఉంది. ఇది ఒక మిశ్రిత భావం (complex) గా పిలువబడుతుంది. ప్రతి మానసిక ప్రతిచర్య మరియు ప్రతి మానసిక ఆలోచన యొక్క మూలములు ఉద్రేక మధ్యభాగంలో (emotional core) ఉంటాయి -బహుశ మన మధ్య మెదడు (mid brain) లో నిల్వచేయబడుతూ ఉండవచ్చు. మానసిక ప్రతిచర్యల మూడు గుంపులు ఈ క్రింద చెప్పబడ్డాయి:

1. ఒక గుంపులో మనమెరిగిన వైఖరులు, లేదా ఒప్పుకోలు, రాజభక్తి, ఆధ్యాత్మిక భక్తి (allegiance) ఉంటాయి. ఇవి పూర్తిగా విశిష్టమైనవి (rational) కాకపోయిననూ, శక్తివంతమైన ఉద్రేకాలు.
2. కొన్ని నిర్దిష్టమైన ప్రవర్తనలను పెంచి పోషించే మన మానసిక ప్రతిస్పందన లన్నిటిని మనం ఎల్లప్పుడూ ఎరిగినవారం కాము. రంగు, రుచిని పసిగట్ట గలిగే మన నిర్ణయాలను స్వాధీనపరిచే అసంకల్పిత స్థితి గల వైఖరులను మనం కలిగియున్నాము. సాధారణంగా మనం అలవాటుగా తినే వాటిని మనం ఎందుకు ఇష్టపడతాం అనేది మనం ఎరుగము. అయితే మనం ఈ అసంకల్పిత స్థితిగల వైఖరులతో జీవిస్తాము. వాస్తవంగా, అవి లేకుండా జీవించడం కష్టం.
3. "మిశ్రిత భావాలు" (complexes) అని పిలువబడే ఎరుగని వైఖరులను కూడా ప్రజలు కలిగియున్నారు. వ్యక్తిత్వంపై ఒక అధికమైన ప్రభావాన్ని ఉపయోగించే అణచివేయబడిన కోరికల సమూహం లేదా అణచివేయబడిన జ్ఞాపకాల సమూహం అని మిశ్రిత భావం నిర్వచింపబడుతుంది. "నీలోనున్న వెలుగు చీకటియై యుండిన యెడల ఆ చీకటి యెంతో గొప్పది" అని యేసు చెప్పిన భావాన్ని పూర్తిగా మనం అభినందించేలా పైన చెప్పబడిన దాని యొక్క కొంత అవగాహనను మనం కలిగియుండాల్సిన అవసరత ఉంది. ఎరిగిన స్థితి నుండి ఒక సంఘటనను పూర్తిగా ప్రజలు అణచివేసినప్పుడు మిశ్రిత భావాలు అనేవి ఏర్పడతాయి. వారు భయపడే సంఘటనను వారు జ్ఞప్తికి తెచ్చుకోలేరు.

ఎరిగిన వైఖరుల కంటె ఎక్కువగా మిశ్రిత భావాలు ఆలోచనను మరియు ప్రవర్తనను మరింత పూర్తిగా గుర్తింపదగని స్థితులలో పరిపాలిస్తాయి. మిశ్రిత భావాలతో ఉన్న ప్రజలు ఫోబియాలతో బాధపడతారు. భయపడు వైఖరులు అనైతికమైనవి; అయినప్పటికి, మిశ్రితభావాలు మరి నాశనకర స్వభావం కలిగిఉంటాయి. అన్నిటిని అణచుకోటానికి కారణం భయం మరియు అపరాధ భావమే. మిశ్రిత భావాలతో బాధపడే ప్రజలు వారు అణచివేసిన స్థితి యొక్క మూలకానికి ఒక మారు వేషంతో ఉన్న భయాన్ని లేక సిగ్గును కలిగి యుండటానికి అలవాటుపడతారు. వారు కొన్ని పరిస్థితులకు భయపడతారు కాని ఎందుకో తెలియదు, ఇదే వారి సమస్య. అయితే వారు అణచివేసిన దాని ద్వారా వచ్చిన భయాన్ని లేదా అవమానాన్ని కనుగొనటానికి సహాయాన్ని వెదకటమే పరిష్కారం.

ఏ సందర్భంలోనైనా, పూర్తిగా బాగుపడటానికి దేవుని క్షమాపణ అవసరం. "విశ్వాసము చేత నీతిమంతులుగా తీర్చబడుట" అనే సిద్ధాంతంలో ఉన్న విశ్వాసం నుండి క్రైస్తవులు లాభపడు ప్రాముఖ్యమైన కృపలలో ఒకటి -దేవునితో సమాధానము (రోమా 5:1). **భయానికి విరుగుడు సమాధానమే.** మన గత జీవితాల యొక్క మంచిని చెడును పరిశీలించుకోవడానికి క్రైస్తవులమైన మనల్ని "నీతిమంతులుగా తీర్చుట" అనేది అనుమతిస్తుంది. మన ప్రవర్తనను గూర్చిన అపరాధ భావము లేకుండా గతంలో జరిగిన సందర్భాన్ని మనం జ్ఞాపకం చేసుకోగలము. మన అసంకల్పిత స్థితి నుండి వచ్చిన చీకటి నీడల మిశ్రిత భావాల నుండి మనం దూరంగా వెళ్లిపోయేలా ఇది మనకు సహాయం చేస్తుంది.

కొన్ని సార్లు ఫోబియా వలన కాదు, కాని సంతృప్తికరమైన కాపుదలను వెదికినప్పుడు దాని వలన నష్టపరిహారంగా తెలియని భయం లేస్తుంది. కాపుదల ఇచ్చే మూలకానికి ఒక రకమైన ప్రేమను వ్యక్తిత్వం జత చేస్తుంది. డబ్బు కోసం ఒక వ్యక్తి అనుభవించే వాత్సల్యం గాని ఆరాటం గాని నియంత్రణలో ఉంచబడిన స్పందనయైయున్నది.

నిజమైన సంరక్షణకి కాకుండా కాపుదల ఇచ్చే మూలకానికి ఒక వ్యక్తి ప్రేమను జోడించినప్పుడు నియంత్రణలో ఉంచబడిన స్పందన వృద్ధి చెందుతుంది. నియంత్రణలో ఉంచబడిన స్పందనల విషయంలో ప్రజలందరూ జాగ్రత్త పడాలి. ఇది ఎలా జరుగుతుంది? ఉదాహరణకు, ఒక యజమాని తన కుక్కకు ఒక నిర్దిష్టమైన సమయంలో ఆహారాన్ని పెట్టే అలవాటును కలిగియున్నాడు. సమయం రాగానే కుక్కకు చొంగ కారడం ప్రారంభమవుతుంది, ఎందుకంటే కుక్క ఆ సమయంలో ఆహారాన్ని ఆశించింది. ఇది పావ్‌లోవ్ నియమము అని పిలువబడుతుంది. ఆహారం లేని సమయంలో పావ్‌లోవ్ (కుక్కల మీద పరిశోధన చేసిన రష్యా శాస్త్రవేత్త)అనే అతను గంట మ్రోగించినప్పుడు కుక్క చొంగ కార్చునట్లుగా అతడు దానిని నియంత్రించాడు. మొదటిగా అతడు గంట మ్రోగించ కుండా కుక్కకు ఆహారం పెట్టాడు. తర్వాత అతడు కుక్కకి ఆహారం పెట్టి అదే సమయంలో గంట మోగించాడు. కనుక ఆ తర్వాత అతడు గంట మ్రోగించినప్పుడు ఆ శబ్దానికి ఆహారం జ్ఞాపకం వచ్చే ఆతృతలో కుక్క చొంగ కారుస్తుంది, ఎందుకంటే మ్రోగే గంటతో పాటుగా ఆహారాన్ని కలిగియుండటానికి కుక్క నియంత్రించబడింది.

## పాఠం

అపవాది చేత పరిపాలించబడుతున్న లోకంలోని ప్రజలు దేవునికి బదులు డబ్బును ఆరాధించడానికి నియంత్రణలో పెట్టబడియున్నారు. వారి అవసరతలను తీర్చేది డబ్బేనని తలంచటానికి వారు నియంత్రణలో పెట్టబడ్డారు. ప్రత్యామ్నాయం కొరకైన కోరిక ఒక నిజమైన ఎరిగిన ఉద్రేకమైనప్పుడు, అది ఇలా చెప్పబడగలదు, "మేము డబ్బును ప్రేమిస్తున్నాము." అయినా, అభద్రత యొక్క అసంకల్పిత భయం మరియు లేమి యొక్క అసంకల్పిత భయం పై ఆధారపడి డబ్బును ప్రేమించడానికి ప్రజలు నియమంలో పెట్టబడియుండగా, ప్రత్యామ్నాయమైన ధన వ్యామోహాన్ని ప్రేమిస్తూ వారు తమ వ్యక్తిత్వాన్ని పటిష్టపరచుకోలేరు. "ఎవడును ఇద్దరు యజమానులకు సేవ చేయలేడు." వంచనపై మన వ్యక్తిత్వాన్ని మనం పటిష్టపరచుకోలేము. క్రైస్తవులు "నిష్కాపట్యదృష్టి"తో కూడిన ప్రపంచ దృక్పథాన్ని కలిగియుండాలి. దేవుడు నిజంగా అనుగ్రహించేవాడు గనుక మనం ఆయన్ని ప్రేమించి సేవించాలి.

క్రైస్తవులకు ప్రాముఖ్యమైన దానిలో మొదటి ప్రశ్న, "సర్వశక్తిమంతుడైన దేవుని శక్తికి బదులు డబ్బు యొక్క కొనగలిగే శక్తిని ప్రత్యామ్నాయంగా చేయటానికి సాతాను సంస్కృతి నన్ను నియంత్రణలో ఉంచిందా?" నిజంగా అనుగ్రహించేవాడు దేవుడే. మిశ్రిత భావం వృద్ధి చెందిన అసంకల్పిత స్థితి గల మనస్సులోనికి నా పేదరికపు భయం అణచివేయబడిందా? బహుశ, "ఏమిటో నాకు తెలియదు" అనే భయానికి డబ్బును నా ప్రత్యామ్నాయ సంరక్షణగా ఏర్పరచుకున్నాను. నిజానికి నేను డబ్బును ప్రేమిస్తానా? నేను డబ్బును కూర్చుకుంటానా? మనలో చాలా మంది "అవును, నిజమే కావచ్చు" అనే జవాబుతో ఈ ప్రశ్నలలో కొన్నిటికి సమాధానమిస్తారు.

ఆహారం, వస్త్రం మరియు నివాసం కొరకైన నా అవసరతను తీర్చుకునేలా డబ్బు మీద ఆధారపడటానికి నేను నియంత్రణలో పెట్టబడ్డాను గనుక డబ్బును కూర్చుకోవడానికి నేను విరామం లేకుండా ప్రయత్నిస్తున్నానా? మనం ఈ ప్రశ్నను తర్వాత పాఠంలో చూద్దాం. ఈ పాఠంలో డబ్బు మరియు మన కోరికల మధ్య ఉన్న సంబంధాన్ని అర్థం చేసుకుందాము. మనం ఈ అభ్యాసం చేసే నిమిత్తం ఉపోద్ఘాతంలో భయాన్ని గూర్చిన కొన్ని సంగతులు వివరించబడ్డాయి. ఎర్నెస్ట్ ఎమ్. లిగోన్ వ్రాసిన "క్రైస్తవ వ్యక్తిత్వం యొక్క మానసిక తత్వము" (The Psychology of Christian Personality) అనే పుస్తకంలో నుండి తీసుకోబడిన అనేక తలంపులు ప్రస్తావించబడ్డాయి.

నీతి ప్రవర్తనను హెచ్చించటానికి యేసు, భయాన్ని ఎన్నడూ వాడలేదు. ఆయన భయానికి విరుగుడును ప్రసాదించాడు. అది దేవునితో సమాధానమును మరియు సహవాసమైయున్నది. పరలోకమందున్న మన తండ్రితో సమాధానం కలిగియుండటం ఎలాగో యేసు చూపించటం ద్వారా ఆయన ప్రజల్ని భయం నుండి రక్షించాడు. అలాగే మనం భయపడే వాటితో మనమెలా సమాధానాన్ని కలిగి యుండాలో కూడా ఆయన మనకు బోధించాడు. మనల్ని ద్వేషించే ప్రజలకు మనం భయపడుచుండగా, మన శత్రువుల్ని ప్రేమించమని ఆయన మనకు బోధించాడు. సమృద్ధి గల ఫలవర్ధకమైన జీవితాలను జీవించటానికి ధైర్యం కలిగియుండాలంటే భయమనేది సమాధానం చేత భర్తీ చేయబడాలి (2 పేతురు 1:8,9). మన స్వాభావిక అవసరతల సంతృప్తిని వెదకుటకై మన పొరుగు వారి సహాయాన్ని పొందే నిమిత్తం వారితో మనమెలా సమాధానం కలిగియుండాలో యేసు మనకు బోధించాడు. ఈ అభ్యాసాన్ని మనం 5వ భాగంలో చూద్దాము. మన స్వాభావిక అవసరతలు మరియు భయాన్ని వృద్ధిపరచుకొనుటకు ఉండే అవకాశం మధ్య కొనసాగే బంధం ఒకటి ఉంది. దానిని మనం తర్వాత పాఠంలో చూస్తాము.

క్రైస్తవులు తరచూ "ఇద్దరు యజయానులకు సేవచేయాలని" ఎందుకు ప్రయత్నిస్తారో పరిశీలిద్దాం. ఏ తల్లితండ్రియైనా నీకు చెప్పగలిగేటట్లుగా, తల్లిదండ్రులు కలిగియున్న భయాలతో పిల్లలు జన్మించినవారు కారు. భద్రత కొరకైన అవసరతతో పిల్లలు జన్మించలేదని చెప్పటం దీని అర్థం కాదు. భద్రత కొరకైన వారి అవసరత అనేది తల్లిదండ్రులు వారి పిల్లలలో పటిష్టమైన వ్యక్తిత్వాలను కట్టగలిగే ఒక తత్వమైయున్నది. పరిపక్వత చెందిన యౌవనస్థులకు మరియు పెద్దలకు పునరుత్థాన సిద్ధాంతము ఎందుకు అవసరమైయున్నది అనేది మన భద్రత కొరకైన ఒక

అవసరత (అపో. కార్య. 4:2; 23:6,7; 24:15). మనకు ఎల్లకాలం భద్రతను ఇవ్వడానికి వైద్యులపై మనం ఆధారపడలేము. మృతుల పునరుత్థానంపై ఆధారపడిన భద్రతను ప్రజలు కలిగియుండకపోతే, వృద్ధ శరీరమందు జీవించు సమయంలో పోరాడే భయాన్ని వారు కలిగియుంటారు. మన స్వాభావిక కోరికల యొక్క సంతృప్తి కొరకైన జవాబులను మనం కలిగియుండనప్పుడు మన జీవితాలను నింపు "చీకటి"ని గూర్చి యేసు భావాన్ని మనం చూడగలము.

అయినా, తమ పిల్లల చిన్న వయస్సులో అసంకల్పిత స్థితి లోనికి లోతుగా తల్లిదండ్రులు నెట్టే భయాలు వారి పిల్లలపై పటిష్టతలేని శక్తిని కలిగియుంటాయి (కొలొస్స. 3:21). తల్లిదండ్రులు వారి భయాలను తమ పిల్లలపైకి నెట్టుచున్నారంటే వారు పిల్లల్ని ప్రేమించడం లేదని భావం కాదు. వాస్తవానికి, ఇది ఖండితమైనది ఎందుకంటే మనం వారిని ప్రేమిస్తాము, కాని కొన్ని సార్లు అనుకోకుండా పిల్లల అసంకల్పిత "స్వభావము" లోనికి భయాన్ని నెట్టేస్తాము. వారు మెట్ల మీద నుండి పడిపోవాలని గాని, కారుకు అడ్డంగా పరుగెత్తాలని గాని లేదా వారు విషం త్రాగాలని గాని మనం కోరుకోము. ఇట్టి విషయాలను గూర్చిన భయంతో వారు జన్మించి యుండలేదు మరియు మన జ్ఞానయుక్తమైన వివరణలను గ్రహించడానికి వారు చాలా చిన్నవారు.

కనుక ఏం చేద్దాం? వారు ఒక ప్రమాదాన్ని ఎదుర్కొనటం మనం చూడగానే గట్టిగా అరుద్దామా? బహుశ వారికి ఇలా చురుకుగా స్పందించే తీరు భవిష్యత్తులో భద్రతనివ్వవచ్చు? మెట్లు, కారు లేదా విషం ఇవి వాటికవే భయపడే కారణాలు కావు. వారి ప్రవర్తనను వశపర్చుకోవడానికి మనం భయాన్ని ఉపయోగించినప్పుడు, మనం వారిని కొన్ని దెబ్బల నుండి మరియు గాయముల నుండి రక్షించవచ్చు; అయిననూ, నమ్మకానికి బదులు భయపడే ఉద్రేకాలను వృద్ధిచెందించటంచేత వారి గుణం యొక్క బలానికి మనం గొప్ప నాశనాన్ని కలిగిస్తాము. మన పిల్లలు మనల్ని నమ్మి మనకు విధేయులవ్వాలని మనం కోరుకుంటాము (ఎఫెసీ. 6:1-4). ప్రతిఫలంగా, పరలోకమందున్న మన తండ్రిని మనం నమ్మి విధేయులమవ్వాల్సిన అవసరం ఉంది. క్రైస్తవ తల్లిదండ్రులు యేసు బోధను మరియు ఉదాహరణలను వెంబడిస్తారు. ప్రమాదం నుండి వ్యక్తిని పూర్తిగా కాపాడటానికి భయాన్ని కాదు కాని సమాధానాన్నే ఆయన ఉపయోగించాడు. కొండ మీద ప్రసంగంలో యేసు చెప్పిన క్షేమం కొరకైన నియమాలు శరీరం కంటే "అంతరంగ పురుషుని" పై మరింత శ్రద్ధను కనుపరిచాయి (మత్తయి 6:25).

"పిల్లల్ని పెంచే" విషయంపై దేవుని వాక్యంలో కొద్ది లేఖనాలే మనకున్నాయనేది గమనించదగింది. క్రైస్తవ తల్లిదండ్రులుగా మన కొరకు మనం కనుగొనే ప్రతి లేఖనం ఆయన పిల్లల్ని పెంచడం కోసమే అనేది వాస్తవం -దేవుడు తన కొరకు పిల్లల్ని పెంచేలా మనకు వారిని అనుగ్రహించాడు (యెషయా 43:6,7). వారు రూపొందింపబడు సంవత్సరాలలో చాలా వరకు పిల్లలు నేర్చుకోవడమనేది స్తబ్ధత విధానం (passive mode - ఎదురు చెప్పలేని విధానం) లో ఉంటుంది. "బలవంతపు పుస్తక అభ్యాసం"కోసం వారిని బడికి పంపినప్పుడు మనం సమాధానంతోను లేక భయంతోను -నమ్మకంతోను లేక అపనమ్మకంతోను అలంకరించాము. మన పిల్లలు మన ఉద్రేకాలు మరియు ప్రవర్తనలలో నుండి వ్యక్తమగు వాటి నుండి నేర్చుకుంటారు. ఒకవేళ వారి తల్లిదండ్రులు భయం అనే బరువును మోస్తున్నవారైతే, వారు ఖచ్చితంగా వారి పిల్లలకు తమ భయాలను సరఫరా చేస్తారు. తల్లిదండ్రులు తమ భయాల కొరకైన ఆదరణగా డబ్బును ఎంచి దాని మీద వారు ఆధారపడటాన్ని బట్టి డబ్బును ప్రేమిస్తున్నట్లయితే, వారి పిల్లలు కూడా డబ్బును ప్రేమిస్తారు.

తల్లిదండ్రుల భయాలు మాత్రమే పిల్లల పైకి నెట్టబడే భయాలు కావు. క్రైస్తవులు కానటువంటి తమ పొరుగువారు మరణ భయాన్ని పిల్లల పైకి నెట్టవచ్చు. వారు చొచ్చుకొనిపోవుచున్న సమాజం భయంతో అధిగమించబడి ఉంది. ఎడతెగని యుద్ధాలు మరియు యుద్ధాల వదంతులు అనేవి భయం చేత నింపబడ్డాయి. కలహాలు భయం చేత ప్రేరేపించబడతాయి. ఇట్టి భయంకర ఉద్రేకాలకు మరియు భయంకర గలిబిలి అంతటికి సమాజం ఇచ్చే జవాబు ఏమని కనబడుతుంది? ఒకవేళ మాట చేత కానట్లయితే, ఖచ్చితంగా క్రియల చేత వారు డబ్బును కలిగియుండాల్సిన అవసరముందని పిల్లలకు చెప్పబడుతుంది.

ప్రతిఫలంగా, తల్లిదండ్రులు గనుక వారి భయంకర ఉద్రేకాలను మూట కట్టేయడానికి "భూమి మీద నిధులను" వెదుకుతున్నట్లయితే, అప్పుడు వారి పిల్లలు డబ్బును చూపునకు సంతృప్తికరమైన సంరక్షణగా అంగీకరించటం నేర్చుకుంటారు. ఒక ఉద్రేకాన్ని సృష్టించేది ఏమీ డబ్బులో లేదు; ప్రతిఫలంగా, ఒక ఉద్రేకాన్ని డబ్బు బయటపెట్టలేనిదైతే, మనం డబ్బును ప్రేమించేలా మన తల్లిదండ్రుల చేత, సమాజం చేత తయారు చేయబడ్డామని మనం గ్రహించాల్సిన అవసరమున్నది. వ్యక్తిత్వంపై దృఢపరచు ప్రభావం డబ్బు కాదు, కాని డబ్బుకు జత చేయబడిన ఉద్రేకపు విలువ. డబ్బు చుట్టూ ఒక బలమైన వ్యక్తిత్వాన్ని కట్టుకోవడం అసాధ్యం, ఎందుకంటే దాని స్వభావంలోనే భయం అనేది చేర్చబడియున్నది. అభద్రతా భయంపై డబ్బు కొరకైన ప్రేమ కట్టబడుతుంది (1 తిమోతి 6:6-10).

"దొంగలు కొల్లగొట్టి దోచుకొను" భూమిపై నిధులను తమ కొరకు దాచుకొను ప్రజలు నిజానికి, ఆ పని చేస్తున్న వెంటనే భయపడతారు. వారు చాలా తేలికగా భయపడటానికి ఐశ్వర్యం మరొక కారణంగా మారుతుంది. దీనికి సంబంధించి పేదరికమనే భయం, ఒకని ఆరోగ్యానికి సంబంధించి క్రిముల భయం మరియు లైంగిక అక్కరలను అణచి వేసుకున్న భయం; జీవితం పూర్తి అంధకారంగా మారగలదు (లూకా 16:14, 15). జవాబు ఏమిటి? ఒక సామెత ఇలా ఉంది: "మార్పు లేనట్లయితే అన్నియు అలాగే ఉంటాయి." భయంకర భావాలు మొదటి స్థానంలో ఉండేలా కారణమైన విషయాలపై ఆధారపడటాన్ని కొనసాగించటం చేత మన ప్రవర్తనను భయంకర

భావాలు స్వాధీనపరచుకోవడాన్ని మనం ఆపలేము. మరి అవసరమైన మార్పు ఏమిటి? ప్రజలు తమ ప్రపంచ దృక్పథాలలో ఒక మార్పును తప్పకుండా చేసుకోవాలి (లూకా 18:22-25).

"విశ్వాసం యొక్క మంచి దృష్టి"తో ఉన్న క్రైస్తవులు దేవుణ్ని నిజమైన సంరక్షకునిగా చూస్తారు. మన అవసరతల సంతృప్తి కోసం మనకు సహాయం చేయగలుగు మరియు సహాయం చేయగోరు వేటినైనా లేదా ఎవరినైనా సరే మనం ప్రేమిస్తాము (మత్తయి 6:26, 27). మనం ఇద్దరు యజమానులకు సేవ చేయలేము, అంటే మనం ఇరువురు యజమానులకు అంకితం కాలేము. క్రైస్తవులు దేవునికి దాసులు (రోమా 6:22). క్రీడాకారులు వ్యతిరేక బృందాలతో వారి భక్తిని కలిగియుండలేరు. వారు ఒక దానిని ప్రేమించి మరొక దానికి భయపడతారు. ప్రపంచ సంస్కృతి "ధన నిధి" (ధనదేవత) ని లేదా భౌతిక ఐశ్వర్యాన్ని వారి "భద్రతా కవచం"గా అంగీకరిస్తారు. యేసుక్రీస్తునందున్న నీతిమంతులుగా తీర్చబడే జీవితాన్ని బట్టి మరియు ఆయన మనల్ని సృజించిన దానిని బట్టి క్రైస్తవులు దేవుణ్ని ప్రేమించుటకు నిర్ణయించుకున్నారు. ఈ భూమి మీద మనం జీవించే సమయంలో మనకు కావలసిన అవసరతల కొరకు భౌతిక సంగతులను కూడా ఆయన సృష్టించాడు. మనం దేవునితో సమాధానాన్ని కలిగియున్నాం గనుక మన జీవితాలపైకి భయాన్ని తెచ్చే చీకటిని మనం ద్వేషిస్తాము. ప్రజలందరిని పోషించేవాడు దేవుడొక్కడే (అపొ. కార్య. 14:15-17). శాస్త్రవేత్తలు ప్రకృతి యొక్క అనేక ఉపయోగకర నియమాలను కనుగొన్నారు గనుక మనం వారిని అభినందిస్తాము; అయిననూ, ఈ రోజు వరకు మన ఆహార సరఫరా కోసం వారు ఒక్క క్రొత్త విత్తనాన్ని కూడా సృష్టించలేదు. మన అక్కరలను కొనుక్కోవడానికి డబ్బును మనం ఉపయోగించగలం, కాని డబ్బే ప్రధాన మూలకం కాదు. దేవుడు సృష్టికర్తయై యున్నాడు మరియు మన కొరకు ఆయన ఏమైయున్నాడో, ఆయన ఏమి చేసియున్నాడో అనే దానిని బట్టి మనం ఆయనను ప్రేమించుచున్నాం.

"క్రీస్తునందు" ఉన్న ఆశీర్వాదం, మరణ భయం నుండి క్రైస్తవులు విడిపించ బడటాన్ని మరియు భయమనే ప్రధాన కారణాన్ని తొలగించటాన్ని సాధ్యపరుస్తుంది. క్రీస్తునందున్న సమాధానకరమైన వాతావరణాన్ని బట్టి మరియు దేవుని బిడ్డల వలె ఆయన రాజ్యంలో నిత్యజీవం యొక్క మన ప్రపంచ దృక్పథాన్ని బట్టి, పరలోకంలో మన కొరకు నిధులను దాచుకోగలము. మనం దాచుకొనే నిధులు ఏమిటంటే మత్తయి సువార్త 5వ అధ్యాయంలో యేసు చెప్పిన ఆరోగ్యకరమైన ఉద్రేక స్వభావాలు మరియు బలమైన గుణం. ఇప్పుడు మనం దేవుని విషయమై సజీవులమైయున్నాం గనుక మరణించేది మన శరీరం మాత్రమే (రోమా 8:9-11). మన గుణం మరియు వ్యక్తిత్వం అనేవి మన భౌతిక మరణం తర్వాత జీవిస్తాయి; కాబట్టి అవి పరలోకం కొరకు మనం సిద్ధపరిచే నిధులై యున్నాయి. మనం మన నిధులను కలిగియుండు చోటే పరలోకం అని తేటగానున్న కన్ను మరియు మన హృదయం ఒప్పుకొంటాయి.

# సారాంశం

దేవునికి కన్పించేలా మనం మన నీతిని జరిగించినప్పుడు మనం ప్రతిఫలాన్ని పొందుతాము. ఉదాహరణకు, అవసరతలో ఉన్న వారికి సహాయపడాలనే ఉద్దేశంతో మనం దానములను ఇస్తాం. మన ఉద్దేశం కేవలం సహాయం చేయడం మాత్రమే గనుక అయితే, దేవుడు మనకు సున్నిత హృదయం అనే ప్రతిఫలాన్ని ఇస్తాడు. ఇది ఇప్పుడు మరియు నిత్యత్వంలోను ఉపయోగకరమైన ప్రతిఫలమై యున్నది. సరైన ఉద్దేశంతో చేయబడే ప్రార్థన కొరకు చాలా ప్రతిఫలాలు ఉన్నాయి. దేవుని సన్నిధిలో ఉండటాన్ని బట్టి మన గుణం కొరకైన గొప్ప బలం ఉన్నది. ఉపవాసము మన భౌతిక సంగతులపై మనకు నిగ్రహమును ఇచ్చి ఆత్మీయ సంగతులపై శ్రేష్టమైన ఆసక్తిని కలిగియుండేలా మనల్ని అనుమతిస్తుంది. పెద్ద సవాళ్లను మనం ఎదుర్కొనినప్పుడు మన ప్రార్థనతో పాటు ఉపవాసం పనిచేస్తుంది. ఈ ప్రతిఫలములన్నియు ఇప్పుడు ఉపయోగపడే సాధనాలే మరియు అవి నిత్యత్వం కోసం నిధులుగా మారతాయి.

ఒక ప్రత్యేకమైన అంశం ఒక నిధిగా ఎలా మారుతుంది? బాగా కఠినమైన లోహాలను కోయటానికి వజ్రం ఒక సాధనంగా ఉపయోగపడగలదు. అలాగే అదే వజ్రం ఒక గాజు పెట్టెలో ఒక వస్తువుగా ఉండి ఆశ్చర్యపరచగలదు. దేవుడు చూసేలా మనం మన నీతిని జరిగించేటప్పుడు దేవుడు మనకిచ్చే బహుమానాలు ఈ లోకంలో ఉపయోగపడే సాధనాలైయుంటాయి. అవి తర్వాత లోకం కొరకు నిధులుగా మారతాయి. ఈ ప్రతిఫలములను/ బహుమానములను ఈ లోకంలో సాధనాలుగా మనం ఉపయోగించటం ఆపివేసినట్లయితే అవి నిధులుగా మారగలవు. ఈ లోకంలో ఉండే నిధులు తుప్పు పట్టేవిగాను దొంగలు దోచుకొనేవిగాను ఉన్నాయి (యాకోబు 5:1-3).

"నీ ధనమెక్కడ నుండునో అక్కడనే నీ హృదయము ఉండును" అని యేసు చెప్పినప్పుడు ఆయన ఒక ఆత్మీయ నియమాన్ని ఇచ్చాడు. అది గురుత్వాకర్షణ నియమమువంటిది, అది ఉన్న మార్గం ఇలాంటిదే. ప్రజలు వారి నిధులను గూర్చి ఉద్రేకులైయున్నారు. నిధి అంటే మన గుణం యొక్క బలాన్ని బయటకు తేవడానికి బలమైన ప్రేరేపణ ఇచ్చే శక్తియైయున్నది. ఎనిమిది ఆరోగ్యకరమైన ఉద్రేకాలు ప్రతిదానికి ఉంచబడిన ఒక నిధిని యేసు బోధించాడు (మత్తయి 5:3-10). మన హృదయాన్ని ఆక్రమించుకొన్నదేదైనా సరే మనల్ని ఒక ఉన్నతమైన జీవితాన్ని ప్రేరేపించేలా ఉపయోగపడగలదు. కాబట్టి, నిధులను సమకూర్చుకోవడమనేది మన ఉద్రేక వైఖరుల యొక్క గురిగాను లేదా కేంద్ర స్థానంగాను మారుతుంది. ఎప్పుడైనా మన ఉద్రేక స్వభావాలను పటిష్టపరచుకోవటానికి దేనినైనా మనం కనుగొనగలము, తర్వాత మన గుణాన్ని బలపరిచే దానిని మనం కనుగొంటాము. మన జీవిత కాలంలో పొందగలుగు లక్ష్యాలు మన భవిష్యత్తుకు సరిపడినవి కావు. మనం లక్ష్యాన్ని చేరినప్పుడు అనైతికముగా మారే ప్రమాదం

ఉంది. మన సహజ పరికరమంతటిని (inherent equipment) పటిష్టపరచుటకు సరిపడిన బలమైన నిధి భూమి మీద లేదు. ఎందుకంటే అది సాధించబడగలదు, పోగొట్టబడగలదు లేదా నాశనం కాగలదు. ఇది జరిగినప్పుడు మనల్ని మనం పటిష్టతగలవారంగా నుంచుకొనుటకు మనం ఒక గురిని లేనివారమై యుంటాము; కాబట్టి, మన గుణం బలహీనపరచబడుతుంది.

మన నిధులు క్షేమంగా ఉండగలుగు చోటు కేవలం పరలోకం మాత్రమే. పరలోకం అనేది అక్షయమైన వాటికి మరియు అమర్త్యమైన వాటికి స్థలమైయున్నది (1 పేతురు 1:3-5). పరలోకంలో మన స్వాస్థ్యంతో దేవుని పిల్లలవలె మనల్ని మనం ముందుగా చూసుకోవడానికి మన దర్శనం సరిపడినదైతే మన పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మనమును పరిపూర్ణులుగా ఉండటానికి అది మనల్ని ప్రేరేపిస్తుంది, మత్తయి 5:48. మన శరీరాలను వదిలిపెట్టేంత వరకు క్రైస్తవులమైన మనం ఆత్మీయంగా ఎదగటం కొనసాగిస్తాము. అయిననూ, పరలోకపు దర్శనాన్ని మనం కలిగియుండకపోతే మన భవిష్యత్తు అంతయు అపాయంలో ఉన్నట్లే. “నీలోనున్న వెలుగు చీకటియై యుండిన యెడల ఆ చీకటి యెంతో గొప్పది.”

## చర్చకోసం ప్రశ్నలు

1. ప్రపంచ దృక్పథం అంటే ఏమిటి?
2. ఒక క్రైస్తవుని దృక్పథాన్ని గూర్చి ఉన్న విశిష్టత ఏమిటి?
3. మరణం యొక్క వాస్తవం అనేది మన వాక్య భాగానికి ఎలా సంబంధించిందై యున్నది?
4. మన ఆత్మీయ ఎదుగుదలకు కోపం కంటే భయం అనేది మరింత విధ్వంసాన్ని కలిగించేదిగా ఎందుకున్నది?
5. లోకంలో ఉన్న ప్రజలు భూమి మీద నిధులను సమకూర్చుకోవడానికి అవకాశాన్ని కలిగియున్నారు; అయిననూ, వారి మరణాన్ని బట్టి వారు ఈ నిధులను దాచుకోలేరని వారు గ్రహించారు. భూమి మీద నిధులను సమకూర్చుకొనే వారిలో మనంఒకరుగా నుండటంనుండి తప్పించుకునే నిమిత్తం మనం ఏం గ్రహించాల్సిన అవసరమున్నది?
6. ఒక మిశ్రిత భావం ఎలా అభివృద్ధి చెందుతుందో వివరించండి.
7. ఒక మిశ్రిత భావం గుణానికి మరియు వ్యక్తిత్వానికి పటిష్టత నివ్వలేనిదిగా ఎందుకున్నది?
8. భయానికి విరుగుడు ఏమిటి? దయచేసి మీ జవాబును వివరించండి.
9. ఒక వ్యక్తి డబ్బును ప్రేమించటానికి వ్యసనపరునిగా ఎలా మారగలడు?
10. ఒక వ్యక్తి యొక్క ప్రతిస్పందనలు ప్రేరణ వశమునకు మారే ప్రక్రియలను వివరించండి.
11. డబ్బును ప్రేమించే ప్రజలకు ఏమి జరిగింది?
12. ఇద్దరు యజమానులకు సేవ చేయడానికి ప్రయత్నిస్తే కలిగే ఫలితం ఏమిటి?
13. సరియైన ప్రవర్తనను హెచ్చించటానికి యేసు వాడిన సాధనం ఏమిటి?
14. తల్లిదండ్రులు తరచూ ఉపయోగించే సాధనం పేరు ఏమిటి? ఈ సాధనం ఉపయోగించబడినప్పుడు ఫలితం ఏమిటి?
15. పిల్లలను పెంచటాన్ని గూర్చి ప్రత్యేకంగా మాట్లాడే ఎక్కువ లేఖనాలను మనం బైబిలులో ఎందుకని కనుగొనము?
16. పిల్లలు డబ్బును ప్రేమించడం ఎలా నేర్చుకుంటారు?
17. డబ్బును ప్రేమిస్తూ మన జీవితాలను పటిష్టపరచుకోవడం ఎందుకని అసాధ్యం?
18. మనం భూమి మీద జీవిస్తుండగా క్రైస్తవులమైన మనం “పరలోకంలో దాచుకోగలిగే” నిధులను గుర్తించండి.
19. దేవుణ్ని ప్రేమించడానికి బదులు డబ్బును ప్రేమించడానికి ఒక వ్యక్తి నియంత్రించబడ్డాడని ఆ వ్యక్తి తెలుసుకున్నప్పుడు, మొట్ట మొదటిగా మార్పు చెందవలసింది ఏమిటి?
20. ప్రజల మరణం వెనుక ఉండే వారి భవిష్యత్తు కొరకు ఒక దర్శనం వారికి ఎందుకు అవసరమై వుంది?